విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా
స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల
వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల శనివారం 10 ఆగస్టు 2024 పేజీలు : 4 వెల : 2.00


## మెగా భూకంపం వచ్చే అవకాశం




**మన వార్త** జపాన్ వరసగా భూకంపాలతో ఉక్కిరిబిక్కిరి అవుతోంది. గురువారం 7.1 తీవ్రతతో భూకంపం సంభవించింది. అయితే, రానున్న రోజుల్లో మెగా భూకంపం వచ్చే అవకాశం ఉందని పరిశోధకులు ఆ దేశాన్ని హెచ్చరిస్తున్నారు. జపాన్ ప్రజలు "మెగాక్వేక్"కి సిద్ధం కావాలని చెప్పారు. 2011లో వచ్చిన భూకంపం, సునామీ కారణంగా జపాన్‌లో 18,500 మంది మరణించారు. ఈ సునామీ ఏకంగా ఫుకుషిమా అణువిద్యుత్ కేంద్రాన్ని దెబ్బతీయడంతో అణు విపత్తు కూడా ఏర్పడింది. జపాన్ వాతావరణ సంఘం(జేఎంఏ) ప్రకారం.. భవిష్యత్తులో వచ్చే భారీ భూకంపాలు పెద్ద సునామీలకు కారణమవుతాయని హెచ్చరించింది. భారీ భూకంపాలు సంభవించే అవకాశం సాధారణం కన్నా ఎక్కువగా ఉందని, ఒక నిర్దిష్ట వ్యవధిలో ఖచ్చితంగా పెద్ద భూకంపం సంభవిస్తుందని చెప్పారు. గతంలో భారీ భూకంపాలు సంభవించిన పసిఫిక్ మహాసముద్రంలోని రెండు టెక్టానిక్ ప్లేట్ల మధ్య ఉన్న నాంకై ట్రఫ్ "సబ్‌డక్షన్ జోన్"లోనే భారీ భూకంపం వచ్చే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. నంకై ట్రంఫ్ అంటే ఏమిటి..? 800 కి.మీ సముద్ర గర్భంలో ఉన్న ఈ ప్రాంతం టోక్యోకు పశ్చిమాన ఉన్న షిజుయోకా నుంచి క్యుషు ద్వీపంలోని దక్షిణ కొనవరకు ఉంటుంది. ఇది ప్రతీ శతాబ్దానికి లేదా రెండు శతాబ్దాలకు 8 లేదా 9 తీవ్రతతో భూకంపాలు వచ్చే ప్రాంతం. వీటిని "మెగాథ్రస్ట్ భూకంపాలు" అని పిలుస్తారు. తరుచుగా ఇక్కడ సంభవించే భూకంపాలు ప్రమాదకరమైన సునామీలను కలిగిస్తాయి. 1707లో నంకై ట్రఫ్‌లోని అన్ని భాగాలు ఒక్కసారిగా విడిపోయి, భూకంపం సంభవించింది. ఇది ఆ దేశ చరిత్రలోనే రెండో అంత్యంత శక్తివంతమైన భూకంపంగా మిగిలింది. ఇది ఫుజీ అగ్నిపర్వత విస్ఫోటనానికి కారణమైంది. 1854లో రెండు శక్తివంతమైన నంకై మెగాథ్రస్ట్‌లు వచ్చాయి. ఆ తర్వాత 1944, 1946లో భూకంపాలు సంభించాయి. నంకై ట్రఫ్ వెంబడి 8–9 భారీ భూకంపాలు వచ్చే 30 ఏళ్లలో 70 శాతం సంభవించే అవకాశం ఉన్నట్లు పేర్కొంది. దీని వల్ల 3 లక్షల మంది ప్రాణాలు కోల్పోవచ్చని అంచనా వేస్తున్నారు. 13 ట్రిలియన్ డాలర్ల నష్టం ఏర్పడొచ్చు.

## పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి
## హైదరాబాద్ కు మరో బయో టెక్నాలజీ సంస్థ




**మన వార్త** అమెరికాలో పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి పెట్టుబడుల విషయంలో వేగంగా అడుగులు వేస్తున్నారు. అమెరికాలోనే అతి పెద్ద బయో టెక్నాలజీ సంస్థ అయిన ఆమ్ జాన్ కంపెనీ..హైదరాబాద్ లో భారీ పెట్టుబడులకు సిద్ధం అయ్యింది. శాన్ ఫ్రాన్సిస్కోలోని ఆమ్ జాన్ కంపెనీ రీసెర్చ్ అండ్ డెవలప్ మెంట్ విభాగంతో.. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు సమక్షంలో ఒప్పందం చేసుకున్నారు. బయోటెక్నాలజీ దిగ్గజ సంస్థ ఆమ్జెన్ హైదరాబాద్ లో టెక్నాలజీ, ఇన్నేవేషన్ సెంటర్ ను ప్రారంభించనున్నట్టు ప్రకటించింది. హైటెక్ సిటీలో ఈ సైట్ ఏర్పాటు కానుంది. సీఎం రేవంత్ రెడ్డి, పరిశ్రమలశాఖ మంత్రి శ్రీధర్ బాబు శాన్ ఫ్రాన్సిస్కోలోని ఆమ్జెన్ ఆర్ అండ్ డీ కేంద్రంలో డాక్టర్ డేవిడ్ రీస్ మరియు మిస్టర్ సోమ్ చటోపాధ్యాయతో ఇవాళ సమావేశమయ్యారు. ఇక్కడ పెట్టుబడులు పెట్టాలన్న సీఎం, మంత్రి అభ్యర్థనకు కంపెనీ ప్రతినిధులు అంగీకారం తెలిపారు. మెడిసిన్, లైఫ్ సైన్సెస్, డేటా సైన్సెస్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)లో ప్రపంచ స్థాయి కేంద్రాన్ని హైదరాబాద్ లో ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. ఈ సంస్థ ఏర్పాటైతే 3 వేల మందికి ఉద్యోగావకాశాలు లభిస్తాయి. ఆమ్జెన్ 40 ఏండ్ల నుంచి బయోటెక్నాలజీ రంగంలో ప్రపంచంలోనే అగ్రగామిగా ఉంది. ఇండియాలో ఇన్నోవేషన్ సెంటర్ ఏర్పాటు చేయడంపై సంతోషం వ్యక్తం చేశారు. దీనిపై సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఆమ్జెన్ హైదరాబాద్ లో ఇన్నోవేషన్ సెంటర్ ను ప్రారంభించడం శుభసూచికమన్నారు. నగరం ఆవిష్కరణలు, సాంకేతికతకు కేంద్రంగా ఉందని తెలిపారు.. రోగులకు సేవ చేయాలనే అంజెన్ మిషన్ ముందుకు రావడం అభినందనీయమని పేర్కొన్నారు.

## రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం
## ప్రయాణీకులకు ముఖ్య సూచిక




**మన వార్త** హైదరాబాద్ లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం ప్రయాణీకులకు ముఖ్య సూచిక చేసింది. ఆగస్ట్ 15 నుంచి వారం రోజులపాటు ప్రయాణీకుల రద్దీ పెరిగే అవకాశం ఉందని..అందుకే విమాన ప్రయాణాలు చేసే వారు ఎయిర్ పోర్ట్ కు ముందుగానే చేరుకోవాని శంషాబాద్ ఎయిర్ పోర్ట్ ప్రకటించింది. రాఖీ పండుగ కారణంగా ప్యాసింజర్లు రద్దీ పెరుగుతుందని ఎయిర్ పోర్ట్ అంచనా వేసింది. ఈమేరకు ఫ్లైట్ సమయానికంటే ముందే బయలుదేరాలని నేషనల్ అండ్ ఇంటర్నేషనల్ ట్రావెలర్స్ కు సూచించింది. ఆగస్ట్ 15 నుంచి 19 మధ్య ఎవరైతే టికెట్ బుక్ చేసుకున్నారో.. వారు ఎయిర్ పోర్ట్ కు ముందే చేరుకొని ఉండాలని కోరింది.

## విజయవాడలో ఘనంగా ఆదివాసీ దినోత్సవం



**మన వార్త** ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా విజయవాడలో గిరిజన శాఖ ఆధ్వర్యంలో కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి సీఎం చంద్రబాబు ముఖ్య అతిథిగా హాజరై ఆదివాసీలతో ముచ్చటించారు. గిరిజన సంప్రదాయ నృత్యాలు ఆకట్టుకున్నాయి. సీఎం చంద్రబాబు సైతం డోలు వాయించి.. ఆదివాసీ కళాకారులతో కలిసి కాలు కదిపారు. ఆదివాసీలు అంటేనే.. శౌర్యం, సహజ ప్రతిభ నైపుణ్యాలకు ప్రతీక అని సీఎం చంద్రబాబు అన్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్మును ఆదర్శంగా తీసుకుని.. ముందుకు వెళ్లాలని సీఎం చంద్రబాబు సూచించారు.

## సిఐ కుటుంబానికి 2007 బ్యాచ్‌కు చెందిన
## పోలీసు అధికారుల సాయం



**మన వార్త** కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో ఎస్సై , సీఐగా పని చేసి, వరంగల్‌లో అనార్యోగంతో మృతి చెందిన సైరి రాజేష్ కుటుంబానికి 2007 బ్యాచ్‌కు చెందిన పోలీసు అధికారులు తమ వంతుగా ఆర్థిక సాయం చేశారు. వరంగల్ ఆటోనగర్‌కు చెందిన రాజేష్ పోలీసు శాఖలో ఎస్సైగా చేరారు. తర్వాత ఇన్‌స్పెక్టర్‌గా పదోన్నతి పొందారు. కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో ఎక్కువ శాతం పని చేశారు. అనారోగ్య కారణాలతో వరంగల్ కమిషనరేట్కు బదిలీ అయ్యారు. గత ఫిబ్రవరిలో మృతి చెందారు. 2007 బ్యాచ్‌కు చెందిన పోలీసు మిత్ర బృందం తమ వంతుగా మొత్తం రూ. 16.80 లక్షలు జమ చేసి గురువారం కరీంనగర్‌లో రాజేష్ భార్య, పిల్లలకు అందించారు. ఇన్‌స్పెక్టర్లు సృజన్‌రెడ్డి, శ్రీనివాస్, స్వామి, రమేష్‌లు ఉన్నారు.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


## తెలంగాణ రాష్ట్రాన్ని ఫ్యూచర్ స్టేట్ అని పిలుద్దాం



**– కాలిఫోర్నియాలో ఏఐ యూనికార్న్? కంపెనీ ప్రముఖులతో సమావేశం.**

**హైదరాబాద్ ఇన్చార్జి భాస్కర్ చారి, ఆగస్టు 10, (మనవార్త)**

ఇకపై మన తెలంగాణ రాష్ట్రాన్ని.. తెలంగాణ ఫ్యూచర్ స్టేట్ అని పిలుద్దామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. హైదరాబాద్ పునర్నిర్మాణంలో భాగంగా ప్రభుత్వం చేపడుతున్న అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ హబ్, నెట్ జీరో సిటీ లాంటి ప్రతిష్టాత్మక ప్రాజెక్టులతో తెలంగాణ రాష్ట్రం "ది ఫ్యూచర్ స్టేట్"కు పర్యాయపదంగా నిలుస్తుందని సీఎం ప్రకటించారు. కాలిఫోర్నియాలో ఇండియన్ కాన్సులేట్ జనరల్ నిర్వహించిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ బిజినెస్ రౌండ్‌టేబుల్‌లో టెక్ యునికార్న్ సీఈఓలను ఉద్దేశించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ప్రసంగిస్తూ ఐటీ యూనికార్న్ ప్రతినిధులందరూ తెలంగాణకు రావాలని ఆహ్వానించారు. 'మీ భవిష్యత్తును ఆవిష్కరించుకొండి. అందరం కలిసికట్టుగా సరికొత్త భవిష్యత్తును తీర్చిదిద్దుకుందాం" అని పిలుపునిచ్చారు. ఇప్పటి వరకు మేము న్యూయార్క్, న్యూజెర్సీ, వాషింగ్టన్ డీసీ, టెక్సాస్‌లో పర్యటించాం. ఇప్పుడు కాలిఫోర్నియాలో ఉన్నాం. అమెరికాలో ప్రతి రాష్ట్రానికి ఒక ప్రత్యేక లక్ష్యం. ఆ లక్ష్యాన్ని సూచించే నినాదం ఉంది. అవుటాఫ్ మెనీ.. వన్ అనేది న్యూయార్క్ స్టేట్ నినాదం. పెట్టుబడులకు అనుకూలమైన విధానాలను తమ ప్రభుత్వం అనుసరిస్తుందని స్పష్టం చేశారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యునికార్న్ కంపెనీల వ్యవస్థాపకులు స్వయంగా హైదరాబాద్‌ను సందర్శించాలని మంత్రి ఆహ్వానించారు. అక్కడ పెట్టుబడులకు ఉన్న అవకాశాలు, సదుపాయాలను పరిశీలించాలని కోరారు.

## శ్రీ శిరిడి సాయిబాబా ఆలయంలో ఘనంగా నాగుల పంచమి పూజలు



**వేములవాడ, ఆగస్టు 09 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
వేములవాడలోని శ్రీ శిరిడి సాయిబాబా ఆలయంలో నాగుల పంచమి సందర్భంగా అశేషంగా మహిళా మణులు హాజరై నాగుల పంచమి పూజలు ఘనంగా నిర్వహించారు. కుటుంబము పాడిపంటలు వృత్తులు చల్లగా ఉండాలని ఆ శేష సాయిని కొలవడం నారీమణులకు ఆచారం. అలాగే సంతానం కాని వారు మరియు ఆరోగ్యం బాగా లేని వారు కూడా మొక్కి చక్కని సంతానం ఆరోగ్యం పొందడం సర్వసాధారణం,ఇట్టి కార్యక్రమంలో శ్రీ సాయిబాబా సేవా సంస్థ అధ్యక్షులు. వారాల దేవయ్య. సభ్యులు కూర రమేష్. కోనమ్మ నాగరాజు. బండారి కుమార్. తొగరి.వెంకటేష్.ఎంబేరి నరసయ్య.రాజేందర్. భక్తులకు ఏర్పాట్లు సౌకర్యాలు చూడడం జరిగింది. ఇట్టి కార్యక్రమం కార్యక్రమం లో పాల్గొని ప్రశాంతంగా పూజలు నిర్వహించుకున్న మహిళా మణులకు సంస్థాన్ అధ్యక్షులు వారాల దేవయ్య కృతజ్ఞతలు తెలియజేశారు.

## పలు అభివృద్ధి పనులకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ శంకుస్థాపన



**వేములవాడ, ఆగస్టు 09 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
వేములవాడ పట్టణంలో రూ. 30 లక్షల నిధులు రాజరాజేశ్వర స్వామి దేవాలయం సమీపంలోని అంబేద్కర్ చౌరస్తా నూతనంగా తీర్చి దిద్దే పనులకు,మురుగు నీరు రాజన్న ఆలయ గుడి చెరువులో కలవకుండా వేములవాడ మున్సిపల్ నిధులు రూ. 3 కోట్లతో నిర్మాణానికి ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ,కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ,మున్సిపల్ ఛైర్పర్సన్ రామతీర్థపు మాధవి, వేములవాడ ఆర్డీవో రాజేశ్వర్, మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్, కమిషనర్ అన్వేష్, వీటీడీఏ సెక్రటరీ అన్సారీ హాజరయ్యారు, కలసి భూమి పూజ చేశారు.

## అనారోగ్యంతో మరణించిన కుటుంబాన్ని పరామర్శించిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు



**వేములవాడ, ఆగస్టు 09 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
వేములవాడ పట్టణంలో అనారోగ్యంతో మరణించిన ,సందనాల చిలకమ్మ ,కుటుంబాన్ని పరామర్శించిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి , తన వెంట, సంజీవ్, ఉడుతల రాము, కార్తిక్, మహేష్, రాంబాబు, సంతోష్ తదితరులు.

## వేములవాడ పట్టణంలో మహాలక్ష్మి ఆలయంలో శ్రావణ శుక్రవారం ప్రత్యేక పూజలు



**వేములవాడ, ఆగస్టు 09 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
వేములవాడ పట్టణంలో మహాలక్ష్మి వీధిలో మొదటి శ్రావణ శుక్రవారం సందర్భంగా మహిళలు మహాలక్ష్మి ఆలయంలో కుంకుమ పూజలు అమ్మవారికి ప్రత్యేకత అలంకరణ ఓడి బియ్యం సమర్పించారు అధిక సంఖ్యలో మహిళలు ప్రత్యేక క్యూ లైన్ లో దర్శించుకున్నారు,అనంతరం మహిళలు కుంకుమ పసుపులతో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.

## జిల్లా కేంద్రంలో జిల్లా ప్రెస్ క్లబ్ ఏర్పాటుకు స్థలం ఇచ్చేందుకు హామీ ఇచ్చిన మంత్రి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 9( మన వార్త ప్రతినిధి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం విద్యానగర్ కాలనీలోని పాత పోలీస్ స్టేషన్ పక్కనగల సింగరేణి ల్యాండ్ ను జిల్లా ప్రెస్ క్లబ్ ఏర్పాటు కోసం ల్యాండ్ ఇచ్చేందుకు రెవెన్యూ సింగరేణి అధికారులతో మాట్లాడాలని కలెక్టర్ సూచించిన పొంగులేటిజిల్లా ప్రెసిడెంట్ ల్యాండ్ కోసం మంత్రిని కలిసిన విలేకరులు దుద్దుకూరి రామారావు, నరసింహారావు,పి రాజేందర్ , నరసింహ, వనమాశ్రీను, అనిల్.

## క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో మోడీ ప్రభుత్వం పై పోరు చెయ్యాలి



**-ఐ ఎన్ టి యు సి ఏఐటీయూసీ సీఐటీయూ ఇఫ్టు సంఘాల పిలుపు.**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 9( మన వార్తా ప్రతినిధి )**
కొత్తగూడెం ఎం జి రోడ్ లో గాంధీ విగ్రహం ఎదుట జాతీయ కార్మికు సంఘాల నిరశన.మొదటిగా గాంధీ విగ్రహం కు ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు జలీల్ పూల మాల వేశారు. గాంధీ విగ్రహం ఎదుట పెద్ద ఎత్తున నినాదం చేస్తూ మోడీ పాలన వలన కార్మిక వర్గం చేస్తున్న నష్టాలు పై జిల్లా ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి నరాటి ప్రసాద్. ఐ ఎన్ టి యు జిల్లా అధ్యక్షులు జలీల్.సీఐటీయూ జిల్లా కోశాధికారి పద్మ. ఇఫ్ట్ జిల్లాకార్యదర్శిసారంగపాని. తదితరులు పాల్గొన్నారు ప్రశగించారు.ఈ కార్యక్రమం లో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కే జమలయ్య. చంద్రగిరి శ్రీను.కందుల భాస్కర్.భూక్యా శ్రీనివాస్. ఐ ఎన్ టి యు జిల్లా నాయకులు ఎస్ రామ చంద్రరావు, సీఐటీయూ జిల్లా నాయకులు వీరన్న. రమేష్. ఇఫ్ టు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**శంకరపట్నం,ఆగస్ట్ 09(మన వార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
శంకరపట్నం మండల కేంద్రంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ హిస్సావెూద్దిన్ ఆధ్వర్యంలో యూత్ కాంగ్రెస్ 64వ ఆవిర్బావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోపగోని బసవయ్య గౌడ్ పాల్గొని పండ్ల పంపిణీ చేసారు. ఈ సందర్భంగా బసవయ్య మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీకి యువత చాలా ముఖ్యపాత్ర పోషించాలని యువతకు సందేశించారు.రానున్న ఎన్నికల్లో యూత్ కాంగ్రెస్ కార్యకర్తలకు అవకాశలు ఉంటాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిలు మహమ్మద్ షారుఖ్,జనగాం మణిదీప్,మండల నాయకులు ఆడెపు అజయ్,బొంగోని శ్రావణ్,భూమ ప్రవీణ్,ఎండి ఆయాన్, భోగ అరుణ్,ఎండి ఆదిల్,సాయి,సోను, గండికోట రవి,రామ్,తదితరులు పాల్గొన్నారు.

## మల్యాల గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో కుంకుమ పూజ కార్యక్రమం



**వేములవాడ, ఆగస్టు 09 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
శ్రావణమాసం పురస్కరించుకొని చందుర్తి మండలం మల్యాల గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో శ్రావణమాసం మొదటి శుక్రవారం సందర్భంగా ఆలయంలో శ్రీ లక్ష్మీ దేవి అమ్మవారికి కుంకుమ పూజా కార్యక్రమం ఆలయ అర్చకులు కందాలై రాకేష్ కుమార్ చారి ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా అర్చకులు మాట్లాడుతూ, శ్రావణమాసంలో ప్రతి శుక్రవారం ఆలయంలో కుంకుమ పూజ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు ఈనెల 16 రెండవ శుక్రవారం వరలక్ష్మీ వ్రతం సందర్భంగా శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఉదయం 10 గంటలకు వరలక్ష్మి వ్రతం అలాగే కుంకుమ పూజ కార్యక్రమం నిర్వహిస్తామని ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలు భక్తులు మహిళలు మరియు చుట్టుపక్కల గ్రామ ప్రజలు భక్తులు పాల్గొవాల్సిందిగా, ఆలయ అర్చకులు తెలిపారు ఈ కార్యక్రమంలో భక్తులు మహిళలు మరియు శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## జిల్లా డీఈఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేత..



**-మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలపై ఒక్కరోజు ధర్నా**

**వేములవాడ, ఆగస్టు 09 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
రాజన్న సిరిసిల్ల జిల్లాలో పాఠశాలలలో పనిచేస్తున్నటువంటి మధ్యాహ్న భోజన కార్మికుల గుడ్ల బిల్లులు, గత సంవత్సరం అక్టోబర్ మాసం నుంచి ఇప్పటివరకు మధ్యాహ్న భోజనం వంట కార్మికులకు చెల్లింపులు యధావిధిగా చెల్లింపులు చెల్లించడం లేదు. అలాగే కేంద్ర ప్రభుత్వం ఇస్తున్నటువంటి నెలకు 2000 , రూపాయలు వేతనం ఏదైతే ఉందో గత నాలుగు నెలల నుంచి విడుదల చేయకుండా మధ్యాహ్న భోజన కార్మికులను ఈ ప్రభుత్వాలు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. అంతేకాకుండా మధ్యాహ్న భోజన కార్మికులకు పొట్ట కొట్టే విధంగా, హరే రామ, హరే కృష్ణ ఫౌండేషన్ ద్వారా విద్యార్థులకు భోజనం అందించాలని ప్రయత్నాలు ముమ్మరం చేస్తుంది, ఆ ప్రయత్నాన్ని విరమించుకొని మధ్యాహ్న భోజన కార్మికులకు ఉపాధి కల్పించే విధంగా, ఈ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. హరే రామ హరే కృష్ణ ఫౌండేషన్ ద్వారా వంట తయారీ ఆలోచన ఏదైతే ఉందో ఈ ప్రభుత్వం విరమించుకోవాలి. ఈ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు మధ్యాహ్నం భోజన కార్మికులకు పదివేల రూపాయలు ఇస్తామని చెప్పి మాట ఇచ్చి అధికారంలోకి వచ్చింది. తీరా అధికారంలోకి వచ్చినాక మధ్యాహ్న భోజన కార్మికులను పక్కకు జరపాలని ఆలోచన ఏదైతే ఉందో అది చాలా దుర్మార్గ చర్యగా మధ్యాహ్న భోజన జిల్లా కమిటీ భావిస్తుంది. ఇప్పటికే వారు కొన్ని సంవత్సరాల నుంచి చాలీచాలని వేతనాలతో వెట్టిచాకిరి చేస్తూ తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఉన్న పని కాస్త పక్కకు జరుగుతే వాళ్ల కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఉంటుంది కాబట్టి ఆ దిశగా ప్రభుత్వం ఆలోచన చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది. మధ్యాహ్న భోజన కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించి, అలాగే ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని పెండింగ్ లో ఉన్నటువంటి చెల్లింపులను వెంటనే విడుదల చేయాలని జిల్లా మధ్యాహ్న భోజన రంగం కమిటీ తరపున ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరుగుతుంది. అందులో భాగంగా ఈనెల 13వ తారీఖు నాడు జిల్లా వ్యాప్తంగాఒక్కరోజు ధర్నా.

## భూమి ఆక్రమణలు చేసి తప్పుడు ఆరోపణలు



**గజ్వేల్ ఆగస్టు 9(మన వార్త ప్రతినిధి జీ మురళి)**
గజ్వేల్ మండలం సింగాటం గ్రామంలోని తమ భూమిని పలువురు ఆక్రమించి మా పైనే తప్పుడు ఆరోపణలు ఆరోపణలు చేస్తున్నారని సింగాటం గ్రామానికి చెందిన ఏర్ల లక్ష్మారెడ్డి తెలిపారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ సింగాటం మాజీ సర్పంచ్ తోకల దయానంద రెడ్డి దగ్గర పిడిచెడ్ గ్రామ శివారులోని సర్వేనెంబర్ 194 లో 5 ఎకరాలు, 195లో 30 గుంటల విస్తీర్ణాన్ని తాము కొనుగోలు చేశామని, అట్టి భూమిలో తాము కబ్జా కలిగి ఉన్నామని తెలిపారు. కానీ ఇటీవల కాలంలో గ్రామానికి చెందిన వంజా నరసింహులు కుమారులు మహేష్, సురేష్, వెంకటేష్ లు తమ భూమిలోకి వచ్చి మాపైన దాడి చేశారని తెలిపారు. ఈ దాడిలో మూడు తులాల బంగారు గొలుసును సైతం అపహరించుకుపోయారని పేర్కొన్నారు. ఈ విషయమై పోలీస్ స్టేషన్లో దరఖాస్తు చేయగా ఎలాంటి చర్యలు తీసుకోలేదని తెలిపారు. గత ప్రభుత్వం చేపట్టిన కాలువల నిర్మాణంలో సర్వేనెంబర్ 194లో నరసింహులుకు చెందిన నాలుగు ఎకరాల పట్టా భూమిలో నుంచి 2.06 ఎకరాల భూమి కాలువలో పోగా నష్టపరిహారాన్ని తీసుకున్నారు. అంతేకాకుండా 195లో 2.20 గుంటల భూమిలో 1.29 గుంటల భూమి కాల్వకు పోయింది. మొత్తం 3.38 గుంటల భూమి పోగా దానికి ప్రభుత్వం నుంచి వచ్చే నష్టపరిహారాన్ని పొందారు. ప్రస్తుతం సదరు భూమి రికార్డుల నుంచి తొలగించకపోవడంతో పట్టా కలిగి ఉన్నారు. ఇదే అదునుగా భావించి మా భూమిలోకి చొరపడేందుకు యత్నిస్తున్నారని లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఈ విషయమై ఎమ్మార్వో, ఆర్డీవోలకు వినతిపత్రం అందజేసిన రికార్డును సరి చేశారని, ప్రస్తుతం కొంతమంది టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఈ విషయమై తమతో నిత్యం గొడవలు చేసుకుంటున్నారని ఉన్నతాధికారులు స్పందించి తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.

## రిజర్వేషన్ అమలు జరిగే విధంగా కృషి చేయాలని రాష్ట్ర మంత్రివర్యులు



**(భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 9 మన వార్త ప్రతినిధి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని పలు అభివృద్ధి కార్యక్రమాల పర్యటనకు విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ,గృహనిర్మాణ శాఖ మంత్రివర్యులు,పేదప్రజల ఆశాజ్యోతి,ప్రజలుమెచ్చిన ప్రజల ఆదరణ పొందిన,ప్రజానాయకులు గౌ.శ్రీ పొంగులేటి.శ్రీనివాస్ రెడ్డి గారిని జిల్లా కలెక్టరేట్ సమీకృత కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి,యస్.సి.వర్గీకరణకు సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును తెలంగాణ రాష్ట్రంలో అమలు పరుస్తూ, మాదిగలకు జనాభా దామాషా ప్రకారం 12% రిజర్వేషన్ అమలు చేయాలని మాదిగ జే.ఏ.సి. రాష్ట్ర జనరల్ సెక్రటరీ మోదుగు.జోగారావు కోరినారు.అనంతరం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి శాయశక్తులా కృషి చేసిన రాష్ట్ర తొలి యస్.సి.కార్పొరేషన్ చైర్మన్ డా.పిడమర్తి.రవి గారికి నామినేటెడ్ పదవి ఇప్పించాలని మంత్రి గారిని ఈ సందర్భంలో కోరినారు.ఈ కార్యక్రమంలో మాదిగ జే.ఏ.సి.జిల్లా అధ్యక్షులు గద్దల.రమేష్,మిర్యాల.కిరణ్,ఇసంపల్లి.నాగరాజు,సాయి,యన్.వెంకటేష్ తదితరులు పాల్గొన్నారులి

## స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో కొత్తగూడెం మున్సిపాలిటీ



**(భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 9 మనవార్త ప్రతినిధి)**
ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్ వై. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ నిరంతరంగా పారిశుద్ధ్య పనులు, దోమల నివారణకు పాగింగు, దోమల మందు బ్లీచింగ్ చేయుటతోపాటు వార్డుల్లో బస్తీలలో చిన్న పిల్లలను పెద్దలను గాయపరుస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్న కుక్కలను, కోతులను తక్షణం పూర్తిగా పట్టించాలని చెప్పారు., ముఖ్యంగా వర్షాకాలం వర్షాలతో డెంగ్యూ మలేరియా ఫీవర్ రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, మంచినీరు కలుషితంగా కుండా శుద్ధమైన మంచినీళ్లు ప్రతిరోజు అందించేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు విన్నవించారు

## బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు సన్మానం



**శంకరపట్నం, ఆగస్ట్09(మనవార్త ప్రతినిధి నేరేళ్ళ సంతోష్)**
బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులను ఉపాద్యాయులు,విద్యార్థినీ విద్యార్థులు ఘనంగా సన్మానించారు.కరీంనగర్ జిల్లా మానకొండూర్ నియోజకవర్గం శంకరపట్నం మండలం మొలంగూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సుదీర్ఘకాలంగా విధులు నిర్వహించి ఇటీవల బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను శుక్రవారం ఘనంగా సన్మానించారు.సాంఘిక శాస్త్రం బోధించిన ఉపాధ్యాయుడు రమేష్ శంకరపట్నం మండలం కొత్తగట్టుకు బదిలీపై వెళ్లగా, వ్యాయామ ఉపాధ్యాయురాలిగా పనిచేసిన బత్తిని జ్యోతి ఫిజికల్ డైరెక్టర్ గా పదోన్నతి పొంది సైదాపూర్ మండలం వెన్నంపల్లికి పదోన్నతి పై వెళ్లారు.జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహించిన ప్రేమలత మానకొండూరు బాలుర పాఠశాలకు బదిలీపై వెళ్లగా.గత 18 సంవత్సరాలుగా విధులు నిర్వహించిన ఆఫీస్ సబార్డినేటర్ రౌతు లక్ష్మీనారాయణ మానకొండూర్ మండల కేంద్రం బాలికల పాఠశాలకు బదిలీపై వెళ్ళారు. ఈ సందర్భంగా బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు శాలువాలతో ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు.ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. ఉద్యోగి జీవితంలో బదిలీలు తప్పనిసరి అని,ఎక్కడ పనిచేసినా వారి సేవలు, జ్ఞాపకాలు మాత్రమే మదిలో శాశ్వతంగా నిలిచిపోతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాల్లు కంకణాల నీరజ, రోజా రమణి, ఉపాధ్యాయులు శ్రీనివాసరావు దేశ్ ముఖ్, రాఘవచార్యులు, సీఆర్పి రమేష్, ఉపాధ్యాయ బృందం విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో చనిపోయిన కుటుంబానికి ఆర్థిక సాయం
# అందించిన మాజీ ఉపసర్పంచి యుగంధర్ యాదవ్





**హాసన్ పర్తి ఆగస్టు 9 (మనవార్త ప్రతి నిధి కోడెపాక శ్రీకాంత్ ):** హనుమకొండ జిల్లా హసన్పర్తి మండలం మల్లారెడ్డి పల్లె గ్రామానికి చెందిన కేతిపాక ఉప్పలయ్య మరియు జక్కు సాయిలు ఇటీవల కాలంలో అనారోగ్యంతో మరణించడం జరిగింది. వారికి ఆర్థికంగా మరియు 50 కిలోల బియ్యం చొప్పున మాజీ ఉపసర్పంచి యుగంధర్ యాదవ్ మరియు మాజీ వార్డు సభ్యులు కొమరారెడ్డి , గుండా రంజిత్ వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## ప్రపంచ ఆదివాసీ దినోత్సవం ఆదివాసీ హక్కుల పై
# పాలకులను నిలదీదాం



**– సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాప్రందా పిలుపు...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 9 ( మనవార్త ప్రతినిధి)** సుజాతనగర్ మండలం పాతంజలాపురం గ్రామంలో ప్రపంచ ఆదివాసి దినోత్సవ సభను నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా సి పి ఐ యంఎల్ – మాస్ లైన్ ప్రజాపంథా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జాటూత్ కృష్ణ మాట్లాడుతూ ఆగష్టు 9 న ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ఆదివాసీ ప్రజలందరూ తమ హక్కుల రక్షణ కోసం సమైక్యంగా పాలకుల పై పోరాడి రక్షించుకోవాలని అలాగే ప్రపంచంలోని అనేక దేశాల్లోని ఆదివాసీలు జరిపిన పోరాటాలు ఫలితంగా, ఐక్యరాజ్యసమితి 1994 ఆగష్టు 9 న ప్రపంచ ఆదివాసీ దినోత్సవం జరపాలని నిర్ణయించింది. ఇందులో భారత దేశం కూడా భాగస్వామిగా వున్నది. ఆదివాసీల అభివృద్ధికి, సంక్షేమానికి, రక్షణకు కృషి చేయాలని నిర్ణయించింది. భారత్ తో సహా ఏ దేశం కూడా సరిగా అమలు చేయలేదు. రాజ్యాంగ కల్పించిన ఆదివాసీ హక్కులను అమలుకు నిరాకిస్తున్నాయి . అదే దారిలో రాష్ట్ర ప్రభుత్వాలు నడుస్తున్నాయి . ఏ పార్టీ అధికారంలో వున్న ఆదివాసులకు ఆర్థికం, సామాజికంగా, రాజకీయంగా, సాంస్కృతికంగా వెనుక భడే వున్నారు. విద్యా – ఉద్యోగం – ఉపాధి – ఆరోగ్య పరంగా అన్యాయమై పోతున్నారు. పీసా చట్టం, అటివి హక్కుల చట్టం, 1/70 రెగ్యు లేషన్ అమలు కావటం లేదు. రాష్ట్రంలో పోడు భూములన్నిటికి పట్టాలు ఇవ్వలేదు. మరి గొత్తే కోయలు మన వారు కాదనే పేరుతో పట్టాలు ఇవ్వలేదు. ఆవాసీలతో సహా జీవనం జీవిస్తున్న మరి ఇతర పేదలకు కూడా పట్టా ఇవ్వలేదు. 12 లక్షల ఎకరాలకు 4 లక్షల మంది దరఖాస్తులు చేసుకోగా 1.5 లక్షల మందికి 4 లక్షల ఎకరాలకు మాత్రమే పట్టాలిచ్చి కేసిఆర్ ప్రభుత్వం చేతులు దులుపుకున్నది. కొత్తంగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆదివాసీలకు మరియు ఇతర పేదలకు పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ మాట్లాడినారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శిధర్మ. నాయకులు నాయకురాలు. కేశవరావు. ఎట్టి లక్ష్మి. భగవాన్. లక్ష్మి. రాధమ్మ. కోరం మాణిక్యమ్మ. నాగమణి. మల్లేశ్వరి. నాగమ్మ. తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ గ్రామాణ పచ్చదనం పరిశుభ్రత



**సైదాపూర్ ఆగస్టు 9 (మన వార్త ప్రతినిధి రాజ్ కుమార్ కొరిమి)**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం శుక్రవారం రోజు సైదాపూర్ మండల కేంద్రంలోని వెన్నంపల్లి, లాస్మనపల్లి, ఎక్లస్పూర్, దుద్దెనాపల్లి గ్రామాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు పాల్గొని మాట్లాడుతూ పచ్చదనం పరిశుభ్రత, పాటించాలి ని ఇంకా ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, గ్రామాల అభివృద్ధి వ్యక్తిగత పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, గ్రామంలో మన ఇంటి చుట్టూ ఉండే పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులు, మరియు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొంత సుధాకర్, మాజీ %జ్రుజ% గుండారపు శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మిట్టపల్లి కిష్టషయ్య, పార్టీ నాయకులుతదితరులు పాల్గొన్నారు

# పెరుకపల్లే పాఠశాలలో స్వచ్ఛదనం పచ్చదనం




**సైదాపూర్ ఆగస్టు 9 (మన వార్త ప్రతినిధి రాజ్ కుమార్ కొరిమి)** కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం పెరుకపల్లిలో స్వచ్ఛదనం – పచ్చదనం ఐదు రోజుల ముగింపు సందర్భంగా శుక్రవారం డ్రై డే కార్యక్రమాన్ని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో పాటు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,గ్రామ కార్యదర్శి, ఆరోగ్యశాఖ వారు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొని పరిసరాలను శుభ్రపరచి,నిలువ ఉన్న నీటిని తొలగించారు. అనంతరం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుల దొంత శ్రీనివాస్ అధ్యక్షతన అవగాహన సదస్సు ఏర్పాటుచేసి ప్రజలకు స్వచ్ఛదనం-పచ్చదనంపై అవగాహన కల్పించారు. అనంతరం పెరకపల్లే గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ముత్యాల మల్లేష్ యాదవ్ ఉమ్మడి గ్రామపంచాయతీ పరిధిలోని పెరుకపల్లి ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల,గొల్లగూడెం ప్రాథమిక పాఠశాల,గొల్లగూడెం అంగన్వాడి పాఠశాల,శివరాంపల్లి, సర్వాయిపేట,ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు బహుకరించారు. పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు,ఆయా పాఠశాలలకు డిక్షనరులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అమ్మ కమిటీ అధ్యక్షురాలు లక్కర్స్ పద్మ,గ్రామపంచాయతీ కార్యదర్శి వెంకటేష్,ఏఎన్ ఎమ్ వరంద,తాజా మాజీ సర్పంచ్ బత్తుల కొమురయ్య,గొల్లగూడెం గ్రామపంచాయతీ మురళి,తాజా మాజీ ఉపసర్పంచ్ పోతరాజు శ్రీనివాస్, బోళ్ల శంకరయ్య,బుచ్చయ్య, పోతరాజు శ్రీనివాసులు, పోతరాజు ఈశ్వరయ్య, జక్కోజు బుచ్చయ్య,ఉపాధ్యాయులు అంజయ్య, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రామలక్ష్మి, హై స్కూల్ ఉపాధ్యాయులు గ్రామపంచాయతీ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు..



**జమ్మికుంట, ఆగస్టు 09( మన వార్త ప్రతినిధి):** యూత్ కాంగ్రెస్ 64వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో జమ్మికుంట పట్టణం గాంధీ చౌరస్తా లో యూత్ కాంగ్రెస్ హుజురాబాద్ నియోజకవర్గ కార్యనిర్వాహక అధ్యక్షులు సజ్జాద్ మొహమ్మద్ జెండా ఆవిష్కరించారు. అనంతరం ఎన్ ఎస్ యూ ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ వై థామస్ కేక్ కట్ చేసి స్వీట్లు, పండ్లు పంపిణీ చేసి ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూత్ కాంగ్రెస్ భారతదేశ స్వాతంత్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన అనేకమంది యువత అంతా కూడా యూత్ కాంగ్రెస్ చేసిన ఉద్యమంలో అనేక మంది మహానేత లు ఎందరో తయారై దేశానికి అందించిన యూత్ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులుగా దేశానికి సేవ చేసిన సుభాష్ చంద్రబోస్ ,భగత్ సింగ్ దేశ సేవలో అనేక మంది యువతను అందించిన యూత్ కాంగ్రెస్ లో నేడు మేము పనిచేయడం చాలా గర్వాంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యువత పైన తీసుకున్నటువంటి నిర్ణయాలను తూచా తప్పకుండా అమలు పరచడంలో యూత్ కాంగ్రెస్ ముందు ఉంటుందని అన్నారు. అదేవిధంగా దేశంలో ఎక్కడా లేని విధంగా నిరుద్యోగ యువతకు జాబ్ క్యాలెండర్ ద్వారా వారు ఏ విధంగా ప్రభుత్వ ఉద్యోగాలకు ఏ విధంగా ప్రిపేర్ కావాలో దిశా నిర్దేశం సూచించినటువంటి ఏకైక ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అని చెప్పారు. మాట ఇస్తే మాట తప్పని కాంగ్రెస్ ఎల్లవేళలా అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ హుజరాబాద్ నియోజకవర్గం కార్యనిర్వహక అధ్యక్షులు సజ్జద్ మొహమ్మద్, ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ వై థామస్, కల్లపల్లి వినోద్,పార్లపల్లి నాగరాజు , రోమాల రాజ్ కుమార్, జపానియా ,శ్యామ్ ,వోల్లాల రాజేష్ ,గొడుగు మానస,గాలిబు నరేష్ ,పంజాల అజయ్,ఫయాజ్ మహమ్మద్,సాగర్, సోహెల్ , అరుణ్, దాసరపు రాకేష్ , రామకృష్ణ, వెంకటేష్, మోహన్ రెడ్డి, ప్రదీప్ రెడ్డి, వడ్లూరి అరుణ్ , సల్లు బాబా,అంజి, పెద్ది శివ, సందీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 'ఏక్ పేడ్ మా కే నామ్' క్యాంపెయిన్ లో భాగంగా కేకేఓసి లో
# తల్లులకు అంకితం చేస్తూ చెట్లను నాటే కార్యక్రమం



**మంచిర్యాల ఆగస్టు 09 ( మన వార్త ప్రతినిది)** మీ తల్లికి నివాళిగా రానున్న రోజుల్లో ఒక చెట్టును నాటాలని ప్రపంచ పర్యావరణ దినోత్సవం 2024 నాడు, భారతదేశ ప్రధాన మంత్రి 'ఏక్ పేడ్ మా కే నామ్' అనే ప్రచారాన్ని ప్రారంభించారు. దీనిలో భాగంగా తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సూచన మేరకు కేకేఓసి లో 'ఏక్ పేడ్ మా కే నామ్' కార్యక్రమం నిర్వహించారు. ఈ ప్రచారం వ్యక్తులు మరియు సంస్థలను వారి తల్లులకు అంకితం చేస్తూ చెట్లను నాటమని ప్రోత్సహిస్తు, తద్వారా మాతృమూర్తి మరియు పర్యావరణం రెండింటి పట్ల కృతజ్ఞతను సూచిస్తుంది. ఈ కార్యక్రమం లో కేకేఓసి ప్రాజెక్టు ఇంజనీర్ సూర్యనారాయణ రాజు ముఖ్య అతిథి గా హాజరు అయ్యారు, అలాగే మందమర్రి ఏరియా ఎన్విరాన్మెంటల్ ఆఫీసర్ ప్రభాకర్, కేకేఓసి యాక్టింగ్ మేనేజర్ కుశ్వా, రామరాజు, సిఎంఓఏఐ మందమర్రి ఏరియా ప్రెసిడెంట్ రమేష్, ఎఐటియుసి కేకేఓసి పిట్ సెక్రటరీ కుమారస్వామి మరియు ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# పచ్చని చెట్లు ఆరోగ్యానికి తొలి మెట్లు..



**–మున్సిపల్ కమిషనర్ అయాజ్.**

**జమ్మికుంట, ఆగస్టు 09( మన వార్త ప్రతినిధి)** ప్రతీ ఒక్కరు తమ వంతు బాధ్యతగా ఇంటి పరిసరాలలో మొక్కలు నాటి సంరక్షించాలని మున్సిపల్ చైర్మన్,కమిషనర్ తెలిపారు. స్వచ్ఛందనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో వనమాహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వరరావు,కమిషనర్ మహమ్మద్ అయజ్ పాల్గొని 320 మొక్కలు నాటారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ పట్టణాలు, పల్లెలు పచ్చగా వుండాలని ప్రజలు సంపూర్ణ ఆరోగ్యంగా జీవించాలనే ఉద్దేశంతో మాజి ముఖ్యమంత్రి కేసీఆర్ వనమహొత్సవాన్ని ప్రారంభించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తున్నా%శీ%దుకు కృతజ్ఞతలు తెలిపారు. పరితి ఒక్కరూ తమవంతు బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించి పర్యావరణాన్ని కాపాడాలని కోరారు. ప్రతి శుక్రవారం,మంగళవారం డ్రై డే గా నిర్వహించి, నిల్వ ఉన్న నీటిని తొలగించాలని సూచించారు. నీరు నిల్వ ఉన్న చోట తోక పురుగులు తాయారు అయి వాటి ద్వారా డెంగ్యూ, మలేరియా దోమలు వృద్ధి చెందుతుయని, ఈ దోమలు మధ్యాహ్నం కుట్టడం వల్ల డెంగ్యూ,మలేరియా వంటి విష జ్వరాలు వస్తాయని అన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకొని ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జీ రాజిరెడ్డి, కౌన్సిలర్లు, పొనగంటి రాము,దయ్యాలా శ్రీనివాస్, మరపల్లి బిక్షపతి, రావికంటి రాజు,పాత్కాల రమేష్, కుతడి రాజయ్య, మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీధర్, సీనియర్ అసిస్టెంట్ భాస్కర్,సానిటరీ ఇన్ స్పెక్టర్ సదానందం, వార్డ్ ఆఫీసర్స్, మెప్మా సి ఎల్ ఆర్పీలు, ఏఎన్ఎంలు, ఆర్పీలు, ఆశ వర్వర్లు,అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# సీసాల రాజు ఆధ్వర్యంలో మహా పాదయాత్ర



**–ఘన స్వాగతం పలికిన గంగాధర్ రెడ్డి**

**–శ్రీ వెంకటేశ్వర స్వామి భక్త బృందం చేపట్టిన 20వ మహా పాదయాత్ర భక్తులను సన్మానించిన కార్పొరేటర్**

**శేరిలింగంపల్లి, ఆగస్టు 9 (మన వార్త ప్రతినిధి ప్రదీప్ కుమార్ )** సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు గ్రామానికి చెందిన సీసాల రాజు ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర స్వామి భక్త బృందం చేపట్టిన 20వ మహా పాదయాత్ర పటాన్ చెరు మహంకాళి టెంపుల్ నుండి తిరుపతి కి చేపట్టిన పాదయాత్ర బృందానికి శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపనపల్లి గ్రామంలో గల శ్రీ రంగనాథ స్వామి దేవాలయంలో ఈ రోజు గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ఘనంగా స్వాగతం పలికి పూలమాలలు వేసి,శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 20 సంవత్సరాలుగా తిరుపతి వరకు పాదయాత్ర చేయడం అభినందనీయమన్నారు. శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో పాదయాత్ర దిగ్విజయవంతం కావాలని ఆయన కోరారు. ఏ ఆటంకం లేకుండా పాదయాత్ర కొనసాగాలని, భక్తులకు మంచి జరగాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. 20 ఏళ్లుగా శ్రీ సీసాల రాజు ఆధ్వర్యంలో ఈ పాదయాత్ర కొనసాగుతుండటం విశేషమని అన్నారు. అనంతరం శ్రీ వెంకటేశ్వర స్వామి భక్త బృంద సభ్యులు కాలినడకన తిరుమలకు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో మాణిక్యం, యాదయ్య, ప్రణీత్ రెడ్డి,భగత్,శ్రీకాంత్,రాజు,భక్తులు సీనియర్ నాయకులు స్థానిక నేతలు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉప్పల్ ఫలహార బండి ఊరేగింపులో పాల్గొన్న పరమేశ్వర్ రెడ్డి



**హైదరాబాద్ ఇన్చార్జి భాస్కర్ చారి ఆగస్టు 10, (మనవార్త).** మందముల పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఫలహారం బండి ఊరేగింపు ఘనంగా జరిగింది. మహంకాళి బోనాలను పురస్కరించుకొని గురువారం ఉప్పల్ లో ఎంపీఆర్ ఆధ్వర్యంలో జరిగిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు లరించాయి. విజయవాడ నుండి వచ్చిన కళాకారులు పలు దేవతా మూర్తుల వేషాధారణతో చేసిన నృత్య ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఇదే కాకుండా కాశీ నుండి వచ్చిన అఘోరాలతో ప్రత్యేక సందడి నెలకొంది. ఫలహారం బండి ఊరేగింపు, దేవతామూర్తుల వేషాధారణతో కళాకారుల ప్రదర్శనలతో ఉప్పల్ లోని వీధులు, ప్రధాన రహదారులపై సందడి వాతావరణం ఏర్పడింది.

## ద్విచక్ర వాహనం అదుపుతప్పి యువకుడు మృతి



**వేములవాడ, ఆగస్టు 09 (మన వార్త ప్రతినిధి నందు రావు):** చందుర్తి మండలం మూడపల్లి గ్రామ శివారు కాలువ లో ద్విచక్ర వాహనం అదుపుతప్పి యువకుడి మృతి,యువకుడు జోగాపూర్ గ్రామానికి చెందిన బుర్ర వెంకటేష్ గా గుర్తింపు,సంఘటన స్థలం కి చేరుకొని దర్యాప్తు చేస్తున్న పోలీసులు.

## గ్రామాల సమస్యల పరిష్కారానికి అధికారుల సమీక్ష సమావేశం



**సైదాపూర్ ఆగస్టు 9 (మన వార్త ప్రతినిధి రాజ్ కుమార్ కొరిమి)**శుక్రవారం రోజు సైదాపూర్ మండల పరిషత్ కార్యాలయంలో హుజురాబాద్ %=ఋా %రమేష్ మరియు మండల ప్రత్యేక అధికారి , బి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మండలంలోని వివిధ అభివృద్ధి పనులపై మరియు గ్రామ సమస్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు మండల స్థాయి అధికారులు, గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు అంగన్వాడి టీచర్స్ , %ూచీవీ% , సూపర్ వైజర్ ల తో సమీక్ష సమావేశం నిర్వహించారు. మంత్రి పొన్నం ఆదేశాల మేరకు ఈ కార్యక్రమంలో నిర్వహించి గ్రామాలలో ఉన్న సమస్యలను పంచాయతీ కార్యదర్శులు, %ూచీవీ, ూబెు% లను గ్రామాల వారీగా అడిగి తెలుసుకున్నారు. గ్రామాలలో ఏమన్నా సమస్యలు ఉంటే వాటి పరిష్కారం కోసం మంత్రి దృష్టికి తీసుకవెల్లి పరిష్కరిస్తామని తెలిపారు. శుక్రవారం రోజు నిర్వహించిన సమావేశంలో ఎంపీడీవో యాదగిరి మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## వైద్య ఆరోగ్య మంత్రిని కలిసిన బండెల రాజభద్రయ్య



**హసన్ పర్తి ఆగస్టు 9 (మనవార్త ప్రతినిధి కోడెపాక శ్రీకాంత్ ):** తెలంగాణ రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహను టీపీసీసీ ఎస్సీ విభాగం ఉపాధ్యక్షుడు బండెల రాజభద్రయ్య శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్ లోని మంత్రి దామోదర రాజనరసింహ నివాసంలో ఆయనను రాజభద్రయ్య కలిసి ఆయనకు బోకే అందించి, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రిని కలిసిన రాజభద్రయ్య తనకు రాష్ట్ర స్థాయిలో నామినేటెడ్ పదవి వచ్చుటకు సహకరించగలని కోరారు. రెండవ విడతలో తప్పక నామినేటెడ్ పదవి వచ్చే విదంగా కాంగ్రెస్ పార్టీ చూస్తుందని మంత్రి తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో మహేష్, కొండల్ రెడ్డి, అల్లం విజయ్, కిరణ్ సాయి, దేవేందర్, బాబు, ప్రసాద్, తదితరులు ఉన్నారు.

## మునిపల్లి శివాలయం పునఃనిర్మాణానికి భూమి పూజ



**-భూమి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**

**హసన్ పర్తి ఆగస్టు 9 (మనవార్త ప్రతినిధి కోడెపాక శ్రీకాంత్ ):** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 65వ డివిజన్ పరిధిలోని మునిపల్లి గ్రామంలో శివాలయం పునర్నిర్మాణ భూమి పూజ కార్యక్రమంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే ఆలయ నిర్మాణం మ్యాప్ ను పరిశీలించారు. తదనంతరం పోచమ్మ దేవాలయంలో ప్రవేశించి కొబ్బరికాయ కొట్టి అమ్మవారిని దర్శించుకోవడం జరిగింది.....ఎమ్మెల్యే వెంట హసన్ పర్తి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, తంగేళ్లపల్లి తిరుపతి, నాయకులు నద్దునూరి కిషన్, ఎరుకొండ శ్రీనివాస్, బత్తుల రాజేందర్,మండల నాయకులు కార్యకర్తలు, గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

## అధికారులను సన్మానించిన ఎమ్మార్పీఎస్ నాయకులు



**శంకరపట్నం,ఆగస్టు 09( మన వార్త ప్రతినిధి నేరెల్ల సంతోష్)** నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన అధికారులను శుక్రవారం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కనుకుంట్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. శంకరపట్నం మండల తహసిల్దార్ బత్తుల భాస్కర్, ఎంపీడీవో గోల్కొండ కృష్ణ ప్రసాద్ లను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఆడెపు నరసయ్య, అధికార ప్రతినిధి కోడూరి మహేష్, ఎం ఎస్ పి మండల అధ్యక్షుడు కలకోట సమ్మయ్య, ప్రధాన కార్యదర్శి నాగరాజు, ఉపాధ్యక్షుడు చల్లూరి రాజేందర్,ఆడేపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి దశ నుండే నాయకత్వ లక్షణాలు



**అమీన్పూర్, ఆగస్టు 9 (మన వార్త ప్రతినిధి)** బీరంగూడ అకాడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూలులో గురువారం నాడు విద్యార్థుల అధిష్టాన సేవా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల నిర్వాహకులు సిహెచ్ శ్రీనివాసరావు, ఆర్ శిరీష సమక్షంలో స్కూల్ హెడ్ బాయ్, హెడ్ గర్ల్ ఎంపిక కార్యక్రమానికి ఎన్నికలు నిర్వహించి ఎన్నుకున్నారు. క్రీడా, సాంస్కృతిక, క్రమశిక్షణ, సాహిత్య కమిటీలకు ప్రతినిధులను ఎంపిక చేశారు. పాఠశాల నిర్వాహకులు శ్రీనివాస రావు మాట్లాడుతూ విద్యార్థులలో నాయకత్వ లక్షణాలు పెంపొందించి బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దడానికి ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డి పరిమళ వైస్ ప్రిన్సిపాల్ ఏ నీలిమ, కోఆర్డినేటర్ కె రాణిలతో పాటు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా నాగుల పంచమి



**శంకరపట్నం,ఆగస్ట్09(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)** నాగుల పంచమి పర్వదిన వేడుకలు శంకరపట్నం మండలంలోని పలు గ్రామాలలో అత్యంత ఘనంగా జరిగాయి. నాగుల పంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని మహిళలు పెద్ద సంఖ్యలో నాగదేవత పుట్టలను దర్శించుకున్నారు. పవిత్ర శ్రావణమాసంలో శుక్రవారం వచ్చిన నాగ పంచమిని పురస్కరించుకుని మహిళలు ఉదయమే నూతన వస్త్రాలు ధరించి వివిధ దేవాలయాలు గ్రామాల్లో ఉన్న పుట్టల వద్దకు చేరుకొని నాగదేవతలకు ఆవు పాలు పోసి,కొబ్బరికాయలు కొట్టి,పళ్ళు, పలహారాలు,పువ్వులు సమర్పించారు. అన్ని గ్రామాల్లో మహిళలు పూజలు నిర్వహించి సుఖశాంతులు ప్రసాదించాలని నాగదేవతలను వేడుకున్నారు.

## దౌర్జన్యానికి పాల్పడుతు, తప్పుడు ప్రచారం చేస్తున్న దంపతుల పై చర్యలు తీసుకోండి



**మంచిర్యాల ఆగస్ట్ 09 ( మన వార్త ప్రతినిధి)** మంచిర్యాల పట్టణంలోని మారుతి నగర్ లో గల ఇంటి ప్రహరీ గోడ నిర్మాణం చేపడుతుంటే పదేపదే గోడను అడ్డుకుంటూ గొడవలు సృష్టిస్తున్నారని ఇంటి యజమాని అబ్దుల్ అజీజ్ తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తన పక్క నే నివాసం ఉంటున్నటువంటి ప్రతాపరెడ్డి దంపతులు ఇష్టారాజ్యంగా తనను దుర్భాషలాడుతూ ప్రహరీ గోడను కూలగొట్టారని పేర్కొన్నారు. దీన్ని అడ్డుకోడానికి ప్రయత్నించిన తనపై దుర్భాషలాడుతూ ఒక దశలో దాడికి యత్నించారని చెప్పారు. గోడను కూలగొట్టే సందర్భంలో ప్రతాపరెడ్డి పై ఇటుక పడి ఇప్పుడు మనం ఒక రాణి గాయాలయని అది కూడా తానే చేసినట్లు అబద్ధపు ప్రచారం చేస్తున్నాడని చెప్పారు. అంతేకాకుండా ఒక పత్రిక లో తాను దాడి చేసినట్లు వార్తా కథనాలు రాయించాడని పేర్కొన్నారు. ఈ గోడ గొడవ కు సంబంధించి తాను పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారని తెలిపారు. దీనితోపాటు మున్సిపాలిటీలో కూడా చెప్పానని పేర్కొన్నారు. సమాజంలో కొంత పేరు ఉన్నటువంటి తనను కించపరిచే విధంగా పరువుప్రతిష్ట దెబ్బతీసే చర్యలకు పాల్పడుతున్నాడని తెలిపారు. ఈ ప్రహరీ గోడకు సంబంధించి స్థలము కు సంబంధించి కోర్టు కూడా వెళ్లడం జరిగిందని ఈ కేసు కోర్టులో పెండింగ్లో ఉందని తెలిపారు. ప్రతాపరెడ్డి దంపతులు చేసిన చర్యలన్నీ సీసీ కెమెరా లో రికార్డు అయ్యాయని తెలిపారు. అట్టి ఆధారాలు కూడా పోలీసులకు సంబంధిత మున్సిపల్ శాఖ అధికారులకు అందజేయనున్నానని చెప్పారు. ఈ గొడవల వెనుక మాజీ ఎమ్మెల్యే మాజీ మున్సిపల్ చైర్మన్ ప్రోత్బలం కూడా ఉందని తెలిపారు. తన ప్రతిష్ట పరువుకు భంగం కలిగిస్తున్న ఈ దంపతులకు పై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారని తెలిపారు. కాలనీవాసులు తమకు జరుగుతున్న గొడవలను కూడా పరిశీలించి ప్రతాపరెడ్డి దంపతులకు చెప్పిన వినకుండా కావాలని అక్కస్సుతో చేస్తున్నారని మండిపడ్డారని తెలిపారు. ఇలాంటి అప్రతిష్ట చర్యలకు పాల్పడడం సరి కాదని కాలనీవాసులు అంటున్నారని తెలిపారు. న్యాయం కోసం తాను పోరాడుతున్నానని తనకు జరుగుతున్న అన్యాయాన్ని సమాజ హితం కోసం పనిచేసే ఎవరైనా న్యాయం వైపు నిలబడాలని చెప్పారు.

## ఘనంగా మహేష్ బాబు జన్మదిన వేడుకలు



**పటాన్చెరు, ఆగస్టు 9 ( మన వార్త ప్రతినిధి ):** సూపర్ స్టార్ ప్రిన్స్ మహేష్ బాబు జన్మదినం సందర్భంగా రామచంద్రపురంలోని ఎస్వీసీ సంగీత థియేటర్ లో మురారి రీ-రిలీజ్ అయిన సందర్భంగా అభిమానులు సందడి చేశారు. ఈ కార్యక్రమంలో టపాసులు పేల్చి కేక్ కట్ చేసి మహేష్ బాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం థియేటర్ మేనేజర్ దుర్గ ప్రసాద్, రామకిలను అభిమానులు శాలువాతో సన్మానించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఊరు దత్తత తీసుకొని ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసిన ఘనత ఎందరో చిన్న పిల్లలకు ఎన్నో ఉచిత గుండె వైద్యం చేయించిన ఘనత నటుడు మహేష్ బాబు గారికి దక్కుతుందని ఇలాంటి జన్మదినలు మరెన్నో జరుపుకోవాలని నిరుపేదలకు ఇలానే అండగా ఉండి సేవ కార్యక్రమాలు నిర్వహిస్తూనే ఉండాలని కోరుకున్నారు ఈ కార్యక్రమంలో మహేష్ బాబు ఫ్యాన్స్ అద్యక్షుడు హరీష్, వివేక్, మహేష్, శ్రీకాంత్, అశోక్, ప్రశాంత్, గణేష్, మహేష్, శివ, సురేష్, రాజా బాబులు పాల్గొన్నారు.

## స్త్రీల ఆరోగ్యాల పై అవగాహన



**జమ్మికుంట, ఆగస్టు 09( మన వార్త ప్రతినిధి):** ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వావిలాల లలో శుక్రవారం సభ మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సభ నిర్వహించారు. ఈ సమావేశం లో గర్భిణీ స్త్రీ లకు, బాలింతలకు, కౌమార దశ లోని బాలికల ఆరోగ్యం, న్యూట్రిషన్, సాధారణ ప్రసవాల పై అవగాహన కల్పించారు. ఈ సమావేశం లో ఎంపిడిఓ బిమేష్, మెడికల్ ఆఫీసర్, ఎంపీఓ, జీ పీ ప్రత్యేక అధికారులు,ఇరిగేషన్ %ూజు% నవీన్, ఐసీడీఎస్ సూపర్వైజర్ పద్మ,ఎంపి హెచ్ ఇ ఓ,హెల్త్ సూపర్వైజర్, పంచాయితీ సెక్రటరీ పాల్గొన్నారు.

## నేడు జమ్మికుంటలో విద్యుత్ సరఫరాకు అంతరాయం




**జమ్మికుంట, ఆగస్టు09 (మన వార్త ప్రతినిధి) :** జమ్మికుంట మున్సిపల్ పరిధిలో రెండో శనివారం సందర్భంగా ఉదయం 10:30 నుండి 12 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని పట్టణ ఏఈ సురేష్ ఒక ప్రకటనలో తెలిపారు. 33/11 కె.వి మాచనపల్లి సబ్ స్టేషన్ లో నిర్వహణ పనుల వలన విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఆయన తెలిపారు. నేడు విద్యుత్తు అంతరాయం ఉండే ప్రాంతాలు మోతుకులగూడెం మారుతి నగర్ హౌసింగ్ బోర్డ్ కాలనీ దుర్గా కాలనీ అంబేద్కర్ కాలనీ పాత మార్కెట్ ఏరియా మసీదు ప్రాంతం మాచినపల్లి గ్రామం మోత్కులగూడెం ఇండస్ట్రియల్ ఏరియా లో విద్యుత్ సరఫరా ఉండదని ఈ అసౌకర్యానికి ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

## పోగొట్టుకున్న సెల్ ఫోన్ అప్పగింత..



**జమ్మికుంట, ఆగస్టు 09( మన వార్త ప్రతినిధి):** జమ్మికుంట మండలం మాచనపల్లి గ్రామానికి చెందిన వీర్ల రవి సుమారు నాలుగు నెలల క్రితం తన రియల్ మీ సి 53 మోడల్ మొబైల్ ఫోను ను పోగొట్టుకోగా సి ఈ ఐ ఆర్ పోర్టల్ టెక్నాలజీ ద్వారా ఫోనును కనిపెట్టి శుక్రవారం బాధితునికి పట్టణ సీఐ వర%శీ%గంటి రవి అందించారు. తను పోగొట్టుకున్న ఫోన్ ను తిరిగి తనకు అప్పగించిన సీఐ రవి కి బాధితుడు ధన్యవాదాలు తెలిపారు.

## ఓబీసీ మహా ధర్నా లో పాల్గొన్న జిల్లా బీసీ నాయకులు




**కరీంనగర్, ఆగస్టు 09( మన వార్త ప్రతినిధి):** ఢిల్లీ లోని జంతర్ మంతర్ వద్ద జరిగిన ఓబీసీ మహా ధర్నా లో కరీంనగర్ నుండి బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాచమల్ల రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్, రాష్ట్ర కార్యదర్శి రంగు సంపత్ లు పాల్గొన్నారు. శుక్రవారం ఢిల్లీ లోని జంతర్ మంతర్ వద్ద బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కుల్కచర్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహా ధర్నా కార్యక్రమం లో జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ పాల్గొని మాట్లాడుతూ బీసీ కుల గణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. బీసీ జనాభా దామాషా ప్రకారం చట్ట సభల్లో బీసీలకు రిజర్వేషన్లు అమలు చేయాలని విన్నవించారు. కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని అన్నారు. మహిళా బిల్లు లో బీసీ మహిళా వాటా స్పష్టంగా చేర్చాలని డిమాండ్ చేశారు. దేశంలో జంతువుల లెక్కలు తేల్చాలని కేంద్ర ప్రభుత్వం జిఓ విడుదల చేసిందని కానీ ఎన్నో సంవత్సరాలుగా బీసీల జనగణన చేపట్టాలని డిమాండ్ ను పట్టించుకోవడం లేదని అన్నారు.